నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 4 డిసెంబర్ 2025
పేజీలు 8



# తిరుమల పాదయాత్రలను అడవి మార్గం నిషేధం

## -జిల్లా అటవీ శాఖ అధికారి ఆర్. జగన్నాథ్ సింగ్



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట స్థానిక జిల్లా అటవిశాఖ కార్యాలయంలో బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారి ఆర్. జగన్నాథ్ సింగ్, జిల్లా ఎస్పీ ధీరజ్, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేషాచలం అటవీ ప్రాంతంలో అన్నమయ్య కాలి బాటలో భక్తుల పాదయాత్రను నిషేధించానన్నారు. ఇటీవల కాలంలో అటవీ ప్రాంతంలో ఏనుగులు,చిరుతలు,ఎలుగు బంట్లు అధికమయ్యాన్నారు.గతంలో ఎన్నో సార్లు తిరుమల పాదయాత్ర జరిగి ఉండొచ్చున్నారు. ఇప్పుడు పరిస్థితులు అనుకూలంగా లేవనీ, ఒకేసారి వేలాదిమంది ఈ కాలిబాటలో వెళితే జరగరాని అనర్థం జరిగే అవకాశం ఉందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని కావున తిరుమలకు పాదయాత్రగా వెళ్లే భక్తులు, రోడ్డు మార్గంలో వెళ్లి తమకు సహకరించాలన్నారు.



# జిల్లా కేంద్రం కోసం మొదలైన ఆందోళనలు

**హాజరైన టిడిపి జనసేన బిజెపి నాయకులు**

**సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రాజంపేట, రైల్వే కోడూరు నాయకులు**

## జేపీసీ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న ప్రజలు

**రాజంపేటలో భారీ ర్యాలీతో వినతి పత్రం**

**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని జేపీసీ ఆధ్వర్యంలో బుధవారం రాజంపేటలో పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు తమ ఆకాంక్షలను, అభిప్రాయాలను వినతి పత్రం రూపంలో రాజంపేట సబ్ కలెక్టర్‌కు అందజేశారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, రాజంపేట జనసేన పార్లమెంట్ నాయకులు అతికారి కృష్ణ, యల్లటూరి శ్రీనివాసరాజు, రాష్ట్ర సాంస్కృతి విభాగం టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర తో పాటు అనేకమంది నాయకులు కార్యకర్తలు సామాన్య ప్రజలు రాజంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాజంపేట పాత బస్టాండ్ నుండి ర్యాలీని ప్రారంభించి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, రాజంపేట ముద్దు రాయచోటి వద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అన్ని వనరులు అర్హతలు ఉండి కూడా స్వార్థ రాజకీయాలక రాజంపేట బలవుతుందని, తమ పిల్లల భవిష్యత్తు కోసం రాజంపేట జిల్లా కేంద్రం సాధించేందుకు మిగతా 2లో






# అన్నదాతను ఆదుకునేలా ప్రభుత్వ చర్యలు

## -అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం వర్క్ షాప్

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రైతు కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా ఉంటారని,ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.బుధవారం నాడు రాజంపేట మండలం,హస్తవరం గ్రామం పర్యటిస్తూ "అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం" వర్క్ షాప్ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొని రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా 2లో





# అట్టహాసంగా మదనపల్లె టౌన్ బ్యాంకు శతజయంతి ఉత్సవాలు

**- హాజరైన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,ప్రముఖులు**

**- ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వక్తల పిలుపు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె కో - ఆపరేటివ్ శతజయంతి వేడుకలు బుధవారం మదనపల్లి పట్టణంలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో కనుల పండుగలా జరిగాయి.ఈ శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథ్ రెడ్డి,పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రాజు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,మిట్స్ యూనివర్శిటీ ఛాన్సులర్ మిగతా 2లో



# జిల్లా కేంద్రం కోసం ఎందాకైనా

**-ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ఉపేక్షించేది లేదు**

**-రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిందే**

**-జనసేన పార్లమెంటు నాయకులు అతికారి కృష్ణ**



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్** రాజంపేట జిల్లా కేంద్రం సాధించడం కోసం ఎందాకైనా వెళ్తామని, ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ఉపేక్షించేది లేదని, ఆరు నూరైనా రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిందేనని రాజంపేట పార్లమెంట్ జనసేన నాయకులు అతి కారి కృష్ణ తెలియజేశారు. బుధవారం రాజంపేటలో జరిగిన ర్యాలీకి ఆయన పెద్ద ఎత్తున జనసైనికులను ముందుండి నడిపించారు. ముఖ్యంగా సిద్ధపటం, ఒంటిమిట్ట మరియు ఇతర మండలాల నుండి జనసైనికులను ర్యాలీలో పాల్గొనేలా కృషి చేశారు. అలాగే వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు కూడా చేసి రాజంపేట జిల్లా కేంద్రానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఊరు వాడ జిల్లా కేంద్ర సాధన కోసం ముందుకు కదలాలని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. పార్లమెంటు కేంద్రంలో జిల్లా కేంద్రంగా ఉండాలని ఆలోచన ఉన్న స్వార్థ ప్రయోజనాల కోసం తమ గొంతు నొక్కుతున్నారని, ఇకపై ఊరుకునే ప్రసక్తి లేదని, అన్ని అర్హతలు అవకాశాలు ఉన్న రాజంపేటకు జిల్లా కేంద్రం హెూదా కల్పించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, ఇప్పటికే అభివృద్ధిలో వెనుకబడి ఉన్న రాజంపేటకు భవిష్యత్తు ఉండాలంటే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన తెలియజేశారు. జిల్లా కేంద్ర ప్రకటించే వరకు తమ పోరాటం ఆగదని, భవిష్యత్తులో మరింత ఉధృతంగా జిల్లా కేంద్ర సాధన కోసం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

# న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాల్సిందే

**-రాజంపేటకు అన్ని అర్హతలు ఉన్నాయి -ప్రజల మనోభావాలను గౌరవించాలి**

**-రాజంపేట పార్లమెంట్ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్** అన్ని అర్హతలు ఉన్న రాజంపేటలో జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సిందేనని, న్యాయబద్ధంగా రావలసిన హెూదాను ప్రకటించాలని రాజంపేట పార్లమెంట్ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. బుధవారం రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదని, న్యాయబద్ధంగా తమ అర్హతను, వనరులను, ఇచ్చిన మాటకు, నిబంధనల మేరకు ప్రభుత్వం వ్యవహరించి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, తాము ఎవరు నోరు కొట్టాలని అనుకోవడం లదని అయితే తమ ప్రజల అభిప్రాయాలు, రాజంపేటకు ఉన్న అవకాశాలను బట్టే తాము డిమాండ్ చేస్తున్నామని, ఒకసారి వైసీపీ పార్టీ నీ నమ్ముకొని మోసపోయామని, మళ్లీ మోసపోయి మా పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టలేమని, ఈ ప్రాంతంలో రాజకీయంగా ముందుకు వెళ్లాలంటే ఆమె కచ్చితంగా జిల్లా కేంద్రం సాధించుకోవాలని, దయవుంచి ప్రభుత్వ పెద్దలు ఆలోచించి రాజంపేట జిల్లా కేంద్రంలో ప్రకటించి ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవించాలని ఆయన కోరారు.







## అన్నదాతను ఆదుకునేలా ప్రభుత్వ చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**రైతుల సమస్యలపై చర్చించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ రంగానికి ఎన్డీఏ కూటమి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును రైతులకు చమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏవో నాగలక్ష్మి,పశు వైద్య శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు,సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు, సర్పంచ్ మహేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు,హస్తవరం టిడిపి గ్రామ అధ్యక్షులు శివరామరాజు,టిడిపి కన్వీనర్ చమర్తి చంద్రశేఖర్ రాజు,వైస్ సర్పంచ్ నరసింహ రాజు గ్రామ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా మదనపల్లె టౌన్ బ్యాంకు శతజయంతి ఉత్సవాలు





**(మొదటి పేజీ తరువాయి)**డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి,పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.ముఖ్య అతిథులను టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,వైస్ చైర్మన్ మహర్షి,ఆకుల కృష్ణమూర్తి, డైరెక్టర్లు జోలపాళం దేవేంద్ర అలియాస్ (చిన్ని),రవికాంత్,సోము,పసుపుపొడి రవి,భాస్కర్ తదితరులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటాలు, చెక్కభజనలు, కొమ్ము వాయిద్యాలు,ఎంతో విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం సభా వేదికపైకి బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ముఖ్య అతిథులను ఆహ్వానించి,పుష్పగుచ్ఛం,శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆహుతులతో శతజయంతి ఉత్సవాల మ్యానిఫెస్టోను విడుదల చేశారు.ముందుగా టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ 1924లో గంగారపు పెద్దప్పరెడ్డి రూ.410 డిపాజిట్ రుసుముతో 30 మంది సభ్యులతో కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అప్పటి నుంచి ప్రజాసేవలో కొనసాగుతూ ప్రజలఆదరణ చూరగొంటూ అత్యంత విలువైన సేవలు అందిస్తూ అనతి కాలంలోనే రుణాలు మంజూరుచేస్తూ ఎంతో ప్రజాభిమానం చూరగొందన్నారు.100 ఏళ్ల కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చరిత్రలో ప్రస్తుతం రూ. 100 కోట్ల డిపాజిట్లు,రూ.120 కోట్ల టర్నోవర్‌తో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తూ దూసుకు పోతుందన్నారు.ప్రస్తుతం మూడు బ్రాంచిలతో ఈ టౌన్ బ్యాంకు కొనసాగుతుందని తెలియజేశారు.హాజరైన ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా,అమరనాథ్ రెడ్డి,మురళీమోహన్,పులివర్తి నాని, గురజాల జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో ఆదరణ చూరగొన్న కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు.ఖాతాదారుడు బ్యాంకుకు వచ్చినపుడు వారిని సాదరంగా ఆహ్వానించి,వారికి కావాల్సిన సేవలను అనతి కాలంలోనే అందించడంతో ఇంత మంచి పురోగతి సాధించిందన్నారు. ప్రభుత్వం తరఫున టౌన్ బ్యాంకు కావాల్సిన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ముఖ్యంగా టౌన్‌బ్యాంకు సేవలను విస్తరించాలని, మరిన్ని బ్రాంచ్‌లు స్థాపించి యువతకు ఉపాధి కల్పించి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా మదనపల్లె జిల్లా అయిన సందర్భంగా ఒకే వేదికపై ఇంతమంది ఉమ్మడి చిత్తూరు జిల్లా నేతలు కలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.మదనపల్లె జిల్లా అమల్లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే షాజహాన్ బాష తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీ,రాటకొండ బాబు రెడ్డి,విజయభారతి సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,మార్పూరి సుధాకర్ నాయుడు,ఆర్.జె.వెంకటేష్,జనసేన నాయకురాలు దారం అనిత,ఎస్.రెడ్డి షంషీర్,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),గంగారపు రామ్మూర్తి నాయుడు,నవీన్ చౌదరి,ఉప్పు రామచంద్ర,డ్యాన్స్ రెడ్డెప్ప,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బాలుస్వామి, రమేష్ రెడ్డి,రామిశెట్టి రెడ్డి కేశవ,డైరెక్టర్లు,ఖాతాదారులు,బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది,పట్టణ ప్రముఖులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం కోసం మొదలైన ఆందోళనలు

**(మొదటి పేజీ తరువాయి)**ఎంత దూరమైనా వెళ్తామని, గతంలో వైసీపీ పార్టీ మాట తప్పి గొంతు కోసిందని, కనీసం ప్రస్తుత ప్రభుత్వమైన అర్హతను బట్టి, అనుకూలతలను బట్టి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, అలాకాకుండా మరోసారి ప్రభుత్వాలు రాజంపేట ప్రజలను వంచిస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు తెలియజేశారు.

### పెరుగుతున్న మద్దతు

రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ కు రోజురోజుకు మద్దతు పెరుగుతుంది. అసలు రాజంపేటకు ఎటువంటి పోటీ లేని ప్రాంతాలను జిల్లా కేంద్రాలుగా ఏర్పాటు చేసి, అన్ని అర్హతలు ఉన్న రాజంపేటకు కావాలనే మొండి చేయి చూపిస్తున్నారని ఆందోళన ప్రజలలో నెలకొందడంతో ప్రస్తుతం జిల్లా కేంద్రం కావాలనే డిమాండ్ గ్రామాలలో నుండి మొదలైంది. ఇప్పటికే అనేకమంది మహిళలు, ప్రజలు, యువత గ్రామాల నుండి పెద్ద ఎత్తున రాజంపేట ర్యాలీకి రావడం చూస్తుంటే రాజంపేట జిల్లా కేంద్రం సాధించేవరకు విశ్రమించేదే లేదని పలువురు తెలియజేస్తున్నారు. బుధవారం జరిగిందా ర్యాలీలో జేఏసీ సభ్యులు లక్ష్మీనారాయణ, సంబావు వెంకటరమణ, ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -రైల్వే కోడూర్ రూరల్ సీఐ శ్రీనివాసులు



**చిట్వేలి, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావం వలన చెరువులు వంకలు, వాగులు, పొంగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ స్తంభాల వద్ద పిల్లలు వృద్దులు, జాగ్రత్తలు పాటించాలని. రైల్వే కోడూరు రూరల్ సిఐ డి శ్రీనివాసులు, వెల్లడించారు. బుధవారం, సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల వద్ద గుంజన నదులు సాగుతున్న ప్రదేశాల ఆనుకుని ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు యధావిధిగా కురుస్తున్న సందర్భంగా సురక్షత ప్రాంతాలకు ప్రజలు రావడం మంచిదన్నారు. లోతట్టు ప్రాంతాల వద్ద నివాసాలు ఉంటున్న ప్రజలు జాగ్రత్తలు వహిస్తే మంచిదని ఆయన పేర్కొన్నారు. అలిగేరు, ఉధృత కాస్త పెరిగిందని అటువైపు వెళ్లే వాళ్ళు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఎల్లమ్మ రాజు,చెరువు నిండుకుండల ఉందని అలుగు ఉధృతంగా సాగుతుందని చెరువుల వద్దకు ఎవరు కట్టల పైకి వెళ్లడం వంటి సాహసంభ్యతమైన విధానాలకు స్వస్తిఫలకాల అన్నారు. ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయాలని ఆయన ప్రజలకు వివరించారు. వర్షాభావ ప్రాంతం ఎక్కువగా ఉన్నచోట ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రజలు కూడా సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య హుండీ ఆదాయం రూ.13,10,890/-



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండ శివాలయం హుండీ ఆదాయం రూ 13,10,890 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట లు తెలిపారు. బుధవారం ఉదయం టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, పురుషోత్తం, వీరాంజనేయులు, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, వెంకట్ రెడ్డి మరియు భక్తుల సమక్షంలో ఆలయ ప్రధాన హుండీ లెక్కించగా రూ 13,10,890 లక్షల ఆదాయం వచ్చినట్టు చెప్పారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామిలు నిర్వహించారు.

## 6న మల్లయ్య కొండ ఆదాయ వనరుల వేలం పాటలు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ డిసెంబర్ 3: తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ ఆదాయ వనరుల వేలంపాటలు ఈనెల ఆరవ తేదీన కొండపై దేవస్థానం వద్ద నిర్వహించినట్లు ఈవో ఎద్దుల మునిరాజా విలేకరులకు తెలిపారు. మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి దేవస్థానం కు చెందిన ఆదాయ వనరులు 1.2.2026 నుండి 31.1.2027 ఏడాది వరకు తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు రూ లక్ష డిపాజిట్, వాహనములు పార్కింగ్ హక్కుకు రూ లక్ష, గౌరమ్మ గుడి వద్ద పూజ సామాగ్రి సేకరణ హక్కురూ50వేలు, వెలుగు మల్లమ్మ గుడి వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుకు రూ 50వేలు,వీరన్నగెవిల వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుకు రూ 10వేలు, కొండపై పూజా సామాగ్రి,అంగడి నిర్వహణ అమ్ముకునే హక్కుకు రూ 50వేలు, కొబ్బరి చిప్పలు సేకరణ హక్కు కు రూ 50వేలు, దేవస్థానం వద్ద పాదరక్షలు భద్రపరిచే రుసుము వసూలు చేసుకునే హక్కు 14.2.2026 నుండి 16.2.2026 తేదీ వరకు వేలంపాటకు రూ 10వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు వెంటనే సగభాగం చెల్లించి 20 రోజుల లోపు పూర్తి పైకం చెల్లించి రసీదు పొందాలని,గతంలో దేవస్థానానికి బకాయిలు ఉన్న వారు వేలం పాటలకు అనర్హులని చెప్పారు. ఆసక్తిగల పాటదారులు వేలం పాటలలో పాల్గొనాలని ఈవో ఓ ప్రకటనలో తెలిపారు.

## అయోమయంలో రైతులు వాటి గురించి వివరించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** విజయవాడలోని తాడేపల్లి వైయస్సార్ సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే కోడూరు నియోజవర్గం లో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రతి గ్రామంలో చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యాప్తంగా బొప్పాయి,మామిడి,అరటి, రైతులకు గిట్టుబాటు ధరలేక వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వివరించారు. ఈ కార్యక్రమంలో జూపూడి ప్రభాకర్ రావు, వైజాగ్ కోఆర్డినేటర్ రాజు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసంపై అవగాహన కార్యక్రమం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని నాలుగు రైతు భరోసా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. అడాపూర్లో రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన రైతన్న మీకోసం వర్క్ షాప్ ప్రోగ్రాంలో మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం తెలిపిన ఐదు సూత్రాలను రైతులకు వివరించారు. అదేవిధంగా రాబోయే మూడు సీజన్లో చేపట్టే కార్యక్రమాల గురించి రైతులకు తెలిపారు. యూరియాను వినియోగించే విధానం గురించి రైతులకు వివరించడం జరిగినది పై సూచనలు పాటించడం వల్ల రైతులు ఒక ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే మూడు సీజన్లలో చేపట్టే కార్యక్రమాల గురించి ఒక నిర్దిష్ట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.తర్వాత మండల తెలుగుదేశం అధ్యక్షుడు జగం శెట్టి సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాల గురించి పూర్తిగా వివరించారు. తర్వాత ఏపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ డిఆర్డిఎ ద్వారా రైతులకు అందజేస్తున్న పథలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు.. కిచెన్ గార్డెన్ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మండల వెటర్నరీ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ తమ శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది అదేవిధంగా డిఆర్డిఏ తో కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ జి. సుబ్బరాయుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ టి సుబ్బరాయుడు , మండల ఐటీడీపీ ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు మరియు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ విజయ ,వెటర్నరీ అసిస్టెంట్ రెడ్డి ప్రసాద్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## జైకిసాన్ లక్కీ డీప్ స్కీం లో కలికిరి రైతులకు 15 ప్రైస్‌లు

### -మొదటి బహుమతి విజేత డేవిడ్ కుమార్



**కలికిరి మేజర్ న్యూస్:** జై కిసాన్ లక్కీ డిప్ స్కీం లో కలికిరి జై కిసాన్ పరిధిలోని రైతులకు 15 ప్రైజులు దక్కాయి. అందులో మొదటి బహుమతి కలికిరి మండలానికి చెందిన ప్రజాశక్తి విలేకరి డేవిడ్ కుమార్ అనే రైతుకు అందడం మరో విశేషం. వివరాల్లోకి వెళితే జువారి కంపెనీ జై కిసాన్ జంక్షన్ వారు దసరా, దీపావళి సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో వారి దగ్గర ఎరువులు, పురుగు మందులు కొన్న రైతులకు ధమాకా లక్కీ డీప్ స్కీం కూపన్లు అందజేసి, వారి వివరాలను డ్రా బాక్స్ లో వేశారు. రెండు రాష్ట్రాల వ్యాప్తంగా డ్రా బాక్స్ లో వచ్చిన కూపన్లను బెంగళూరు వేదికగా మంగళవారం మూడు గంటల నుండి 5 గంటల వరకు లాటరీ పద్ధతి ద్వారా కూపన్లను తీసి విజేతలను నిర్ణయించారు. ఆ లక్కీ డీప్ స్కీం లో కలికిరి జువారి జై కిసాన్ జంక్షన్ పరిధి లోని కలికిరి రైతులకు 15 బహుమతులు వరించాయి అందులో కలికిరి ప్రజాశక్తి విలేకరి డేవిడ్ అనే రైతుకు మొదటి బహుమతిగా హోండా యాక్టివా దక్కడం విశేషం. గుట్టపాలెం గ్రామం కే బర్నేపల్లికి చెందిన అశోక్ కుమార్ 32 ఇంచీల స్మార్ట్ టీవీ, కాటా సుబ్బారెడ్డికి మొబైల్ ఫోన్, యినయ తుల్లాకు మిక్సీ, వాడవాండ్ల పెల్లికి చెందిన చలపతి, సుబ్రమణ్యం, యాదగిరి, సహదేవ, కిరణ్, ప్రవీణ్ కుమార్, గణేష్, వేణుగోపాల్ లకు గోడ వాచీలు గెలుచుకున్నారు. విజేతలకు త్వరలోనే బహుమతులు అందజేయనున్నట్లు జై కిసాన్ జంక్షన్ కలికిరి మేనేజర్ ఎస్ తరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యక్తిపై చాకుతో దాడి : కేసు నమోదు పోలీసుల దర్యాప్తు



**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండల పరిధిలోని నాగవరం గ్రామంలో పాత కక్షలు మనసులో పెట్టుకొని వ్యక్తిపై చాకుతో దాడి ఘటన చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో దేవుని నాగవరం గ్రామానికి చెందిన జగదాబి ప్రసాద్ రాజు, తండ్రి నాగరాజు, అదే గ్రామం రెడ్డివారిపల్లి, గ్రామానికి చెందిన మన్నూరు పవన్ కుమార్ రెడ్డి వయసు 27 సంవత్సరాలు తండ్రి శివనారాయణ రెడ్డి, అతనిపై చాకుతో ప్రసాద్ రాజు దాడి చేసి చాకుతో పొట్ట భాగాన వెనుక భాగాన గాయపరిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగవరం గ్రామంలో గతంలో జరిగిన భూ వివాదంలో మరియు పాత కక్షలు నేపథ్యంలో యనుములు కుడితి నీళ్లు త్రాగిపోతున్నాయని. సాకుతో ఈదాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన పవన్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరులో ప్రథమచికిత్స తీసుకొని మెరుగైన వైద్యం కోసం తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్కు తరలించారు. వైద్యులు బొడ్డు ప్రక్క భాగాన చాకుతో పొడిచినట్లు నిర్ధారించిన వైద్యులు చిట్వేలి పోలీసులు తిరుపతికి వెళ్లి వైద్య గాయపడిన వ్యక్తి దగ్గర వాంగ్మూలం తీసుకున్నారు. బుధవారం, ప్రసాద్ రాజు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మీ ఆరోగ్యం మీ పరిసర ప్రాంతాలు జాగ్రత్త : డాక్టర్ అన్సారి



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** ఒకవైపు వర్షాలు కురుస్తున్నాయి మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని మీ పరిసర ప్రాంతాల పట్ల జాగ్రత్తలు వహించాలని తాగే నీరు, కాచి వడబోసి గోరువెచ్చగా తాగాలని చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అన్సారి, వెల్లడించారు. బుధవారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు భూమిలో కొత్తనీరు చేరుతుంది కాబట్టి నీటిని కాచి వడబోసి త్రాగాలని ఆరోగ్యాన్ని కాపాడుకునే అంశంపై మనకు మనమే జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో వైద్య సిబ్బంది ఆయా గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కుష్టి వ్యాధి పై సర్వే ఇంకా వారం రోజులపాటు జరుగుతుందని ఇంటింటి సర్వే లో సిబ్బంది పూర్తి నివేదికను అందజేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూడా ఇంటి వద్దకు వచ్చిన వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించి సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాలని కోరారు. వర్షాలు ఆగిన తర్వాత కూడా చలి తీవ్రతను బట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. మన గ్రామం మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడు దోమల ఉత్పత్తిని మన పరిసర ప్రాంతాలకు రాకుండా చూసుకోవడంలో ఆయా గ్రామ ప్రజలు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా త్రాగునీరు విషయంలో గోరువెచ్చని నీరు తాగడం మంచిదని తెలియజేశారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 150 మంది నుండి 200 మందికి ఓపి చూడడం జరుగుతుందన్నారు. 24 గంటలు ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన తెలియజేశారు. నూతన భవనంలో విధులు నిర్వహించినప్పటి నుండి ఆరు ప్రసవాలు జరిగాయని ఆయన వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తామని ఆయన ప్రజలకు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం
4 డిసెంబర్ 2025

# రైతన్న మీకోసం – వర్క్ షాప్ సమావేశం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** బుధవారం టి.సుండుపల్లి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా టి. సుండుపల్లి 2 రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ సమావేశంలో ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) శ్రీలత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ వారం రోజుల నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాలలో ప్రతి రైతు కుటుంబాన్ని సందర్శించి , గౌరవ సీఎం గారి సందేశము మరియు రైతుల కోసం ప్రవేశపెట్టిన ఐదు పంచ సూత్రాలు గురించి రైతులకు వివరించడం జరిగినది. ఈ సమావేశంలో ఈ రబీ సీజన్ 2025 , ఖరీఫ్ 2026, రబీ 2026 సంవత్సరాల గాను యాక్షన్ ప్లాన్ కోసం రైతుల నుండి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగినది. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు రైతుల కోసం తెలియపరచిన సూచనలు కూడా పరిగణలోనికి తీసుకోవడం జరిగినది.ముఖ్యంగా సీజన్ ప్రారంభ దశలో విత్తనాలు,ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మొదలగు వాటిని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని కోరడ మైనది. అదేవిధంగా పంటలు వేసిన రైతుల పొలాలలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉండటం వలన పంటలకు చాలా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందడం జరిగింది. కాబట్టి రైతుల కోసం సోలార్ ఫెన్సింగ్ 90%సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు తెలియపరిచారు.రైతులుపంటలు పండించిన తర్వాత పండిన ధాన్యాన్ని ఎండబెట్టుకోవడం కోసం టార్పాలిన్ పట్టలు కూడా అవసరమని తెలియ పరిచారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అను సంధానం చేయాలని రైతు సోదరులందరూ కూడా ఈ సమా వేశంలో కోరడ మైనది. ఈ కార్యక్ర మంలో శ్రీలత సహాయ వ్యవసాయసంచాలకులు(రెగ్యులర్) రాయచోటి, మండలవ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా, వెటర్నరీ డాక్టర్,టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహేష్‌నాయుడు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు రమేష్ నాయుడు , జనసేన పార్టీనాయకులురామ శ్రీనివాస్,బిజెపిరాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ , పార్టీసీనియర్ లీడర్స్ శివారెడ్డి , శివరాం నాయుడు ,ఎంపిటిసి టిసుండుపల్లి , నీటి సంఘం సభ్యులు ఆనంద రెడ్డి,రెడ్డిరాణి,రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది మొదలగు పాల్గొన్నారువారు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటికీ ఉత్తమ ఐ.ఎస్.టి.ఈ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డు

**– 55వ జాతీయ వార్షిక సదస్సులో ప్రదానం**




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ కళాశాలకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు "ఉత్తమ ఐ.ఎస్.టి.ఈ ఫాకల్టీ చాప్టర్ అవార్డు –2025" పురస్కారం లభించిందని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టిఈ) వారు పుదుచ్చేరిలో నిర్వహించిన 55వ జాతీయ వార్షిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్ని ఛాప్టర్లలో అత్యుత్తమ నాయకత్వం మరియు నిర్వహించిన సాంకేతిక,శిక్షణా,సేవా కార్యక్రమాల పరిణామం,సాంకేతిక విద్యలో నాణ్యత ఆధారంగా మిట్స్ ఐ.ఎస్.టి.ఈ ఫాకల్టీ చాప్టర్ కు ఈ అవార్డు ను అందజేసినట్లు ఆయన అన్నారు.మిట్స్ కళాశాల ఐ.ఎస్.టి.ఈ కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీ దివ్యకు డాక్టర్ ప్రతాప్ సింగ్ కె.దేశాయ్ ఐ.ఎస్.టి.ఈ అధ్యక్షుడు చేతుల మీదుగా ప్రదానం చేశారని తెలిపారు.విద్యార్థులు వినూత్నప్రాజెక్టులు,సాంకేతికతమరియు ఆవిష్కరణ రంగంలో అత్యుత్తమ పనితీరును గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారని ఆయన అన్నారు. తమను గుర్తించి ఈ అవార్డును అందించిన ఐ.ఎస్.టి.ఈ వారికి మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిత్యలో విదేశీ భాషలపై అవగాహన కార్యక్రమం

**– హాజరైన జపనీస్ లాంగ్వేజ్ ట్రైనర్ నర్మల్ ఎఫ్రియమ్**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జపనీస్ మరియు ఫ్రెంచ్ భాషల అవగాహన వర్క్‌షాప్ నిర్వహించబడింది.ఇందులో విద్యార్థుల్లో విదేశీ భాషలపై అవగాహన పెంపొందించడం,అంతర్జాతీయ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టబడింది. ఈ వర్క్‌షాప్‌కు నర్మల్ ఎఫ్రియమ్,జపనీస్ లాంగ్వేజ్ ట్రైనర్ చెన్నై,రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.విద్యార్థులకు జపనీస్ మరియు ఫ్రెంచ్ భాషల ప్రాముఖ్యత,ఉన్నత విద్య,ఉద్యోగావకాశాలు,సాంస్కృతికపరమైన అవగాహన వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ఆయన నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థుల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది.ఈ కార్యక్రమంలోడైరెక్టర్‌డాక్టర్ఎస్.రామలింగ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల పాల్గొని,విదేశీ భాషల అభ్యాసం ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న అవకాశాలకు దారితీస్తుందని విద్యార్థులకు సూచించారు.కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ కె.ఈశ్వర రెడ్డి,కార్యక్రమ కో– ఆర్డినేటర్ రెడ్డి ముబారక్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు,విభాగాధిపతులు, అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** 1992 ఐక్యరాజ్య సమితి ప్రకటన మేరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ.ఇందులో భాగంగా బి.కొత్తకోట పట్టణంలోని భవిత కేంద్రంలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఆర్.రెడ్డి శేఖర్,డి.భీమేశ్వర చారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ప్రధానోపాధ్యాయులుకె.భాస్కర్‌హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించేటువంటి అన్ని సౌకర్యాలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని,దివ్యాంగులు అనుకుంటే సాధించినది ఏమీ లేదని,మండలంలో అర్హులైన వారు 100% సదరం సర్టిఫికెట్లు పొందే విధంగా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా భవిత కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులు చేతితో తయారు చేసినటువంటి పూలమాలలు,కుట్లు అల్లికలు, డ్రాయింగ్, తల్లిదండ్రులకు ప్రదర్శనగా చూపారు.వారిని ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలనివక్తలుతల్లిదండ్రులను,ఐఈఆర్టీ ఉపాధ్యాయులను కోరారు.వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఎం.ఆర్.సి సిబ్బంది, ఐ.ఈ.ఆర్.టి టీచర్ బాలాజీ,మానస పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న వైద్యసిబ్బందికి ఘనసన్మానం

**– వారి సేవలపై పీహెచ్‌సీ డాక్టర్ శంకర్ ప్రశంసలు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు విధులు నిర్వహిస్తున్న ఎంపీహెచ్ఈవో ఈశ్వరయ్య,ఎంపీహెచ్ఎస్ మహబూబ్ బాషా,ఏఎన్ఎం అరుణ,ఏఎన్ఎం భారతి,ఏఎన్ఎం రామలక్ష్మి బదిలీ అయ్యారు.ఈ నేపథ్యంలో బుధవారం వారిని కందుకూరు పీహెచ్‌సీ డాక్టర్ శంకర్ శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది ఎంతో నిబద్ధత పనిచేశారని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారని ప్రశంసించారు.ఇన్ని రోజులు తమతోపాటు పనిచేసి బదిలీపై వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ,ఉద్యోగుల బదిలీలు సర్వసాధారణమేనన్నారు.బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఎక్కడికి బదిలీ అవుతున్నారో ఆ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## కూటమి ప్రభుత్వములో రైతులకు అన్ని విధాల న్యాయం జరుగుతుంది

ప్రత్యేక హామీని నిలబెట్టుకుంటాం – మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని బొడ్ రెడ్డి గారి పల్లెలో బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమంలో నలుమూలల నుండి వచ్చిన ప్రజలను అధికారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యలను పరిష్కరించడానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు పలు సమస్యల కు ప్రత్యక్షంగా పరిష్కరించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి నెరవేరుస్తుందని ఆయన తెలిపారు అక్రమాలకు గురువింద అటువంటి భూములను నిజమైన రైతులకే తిరిగి ఇప్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## భవిత కేంద్రంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**– దుప్పట్లు పంపిణీ చేసిన యంగ్ ఇండియా ఫౌండేషన్**

**పెద్దతిప్పసముద్రం,మేజర్‌న్యూస్:** భవితకేంద్రంలో వికలాంగుల దినోత్సవం బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యాశాఖ అధికారి నారాయణ పిల్లలను ఉద్దేశించి ప్రభుత్వాల నుంచి దివ్యాంగులకుఅందుతున్న పథకాలగురించి వివరించారు.విద్యాశాఖ అధికారి గౌస్ పీర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులో తక్కువగా కాదు అన్నారు ,జెపిసి జిల్లా సురేంద్ర,ఏఎస్ఐ వరప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు చట్టలా గురించి వివరించారు.వివిధ సంఘాల నాయకులు దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పిల్లలకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ దుప్పట్లు పంపిణీ చేశారు.పాఠశాలకు ఫ్యాన్ ప్రసాద్,వెంకటరమణవితరణ,స్వీట్లు,రమణ,పిల్లలకు భోజనం ఏర్పాటు బెట్టకొండ మధు, హరికచైతన్య,స్కూల్ కమిటీ చైర్మన్ రామ్మోహన్ స్కూల్ హెడ్ మాస్టర్ ఎం.ఎన్ సరళా దేవి,భవిత కేంద్రం టిచర్ ఆయేషా,యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులుసూరిరెడ్డిబాషా,కె.వి రమణ,పిల్లల తలిదండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన

**రామాపురం, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటిశ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల గాలోబుధవారంనాడు మెప్మా– నిపుణ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందనలభించింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా, అన్నమయ్య జిల్లా డిఆర్ఓ మధుసూదన్ రావు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీదేవి, శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మరియు వివిధ సంస్థల ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్య, ఉద్యోగ మరియు ఉపాధి రంగంలో పెను మార్పులు తీసుకువచ్చి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, పారిశ్రామికంగా రాష్ట్రంలో



అనేక పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని తెలియజేశారు. డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో సుమారు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 600 మంది అభ్యర్థులు పాల్గొన్నారు అని వివరించారు.వెనుకబడిన ప్రాంతమైన అన్నమయ్య జిల్లా యువత ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వృత్తిలో ప్రావీణ్యం గడించి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వేదికగా ఎంచుకున్నందుకుప్రభుత్వయంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తూహాజరైనవివిధ సంస్థలప్రతినిధు లకు విద్యార్థిని విద్యార్థు లకు అన్ని మౌలికసదు పాయాలు కల్పించామని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎన్నికైన270 మందిఅభ్యర్థులకుఆఫర్ లెటర్ లను అందించారు. ఈకార్యక్రమంలోరాయచోటి మున్సిపల్ కమిషనర్ జి.రవి, నిపుణ సంస్థ ఆపరేషన్ మేనేజర్ కార్తీక్, అన్నమయ్య జిల్లా డిపిఎంయు మెప్మా సిబ్బంది, రాయచోటి రాజంపేట మదనపల్లి పురపాలిక మెప్మా విభాగం సిబ్బంది, ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలో జోనల్ విజేతగా శ్రీ అన్నమాచార్య విద్యార్థిని



**నందలూరు మేజర్‌న్యూస్:** శివ దర్శనానంద స్పిర్చువల్ ట్రస్ట్ ప్రొద్దుటూరు వారు సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలో శ్రీ అన్నమాచార్య అకాడమీ కి చెందిన విద్యార్థిని ఓ. హారికా రెడ్డి 1 క్లాస్ జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిది ఈ పోటీలో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనగా హారికా రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచింది.పాఠశాల కరస్పాండెంట్ సమ్మెట శివ ప్రసాద్ మాట్లాడుతూ హారికా విజయం మా సంస్థ కు గర్వకారణం అని కొనియాడారు. ఆమె ఇంకా ఉన్నత స్థాయిలో రాణిస్తుందనే నమ్మకంఉందిఅనితెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు మాడపూరి హేమలత, బాలఆంజనేయులు,సమ్మెట ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ ఎల్ఐసి ఏవో మాడపూరిసుబ్బరాయుడు,ఉపాధ్యాయురాలు లలితఅధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాయచోటి మాకు వద్దు రాజంపేట మాకు ముద్దు

### రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కదం తొక్కిన చిట్వేలి ప్రజలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** రాయచోటి మాకు వద్దు అన్నమయ్య నడియాడిన రాజంపేట జిల్లా కేంద్రం చేయాలనిరాజంపేటలోచేపట్టిన జేఏసీ ఉద్యమానికి చిట్వేలి మండలం నుండి ప్రజలు ఉద్యమకారులు స్వచ్ఛంద సేవా సంస్థ సేవకులు సభ్యులు బుధవారం, బయలుదేరారు. స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ తరఫున గాడి ఇంతియాజ్ అహ్మద్, జర్నలిస్ట్ సంఘాలు, రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని చెప్పిన పెద్దలు మాట తప్పితే ప్రజలు తిరగబడడమే కాక కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. అన్ని పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు చేసేంతవరకు ప్రతి గ్రామం నుండి కూడా ఉద్యమం మొదలవుతుందని తెలియజేశారు. పాలక పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం పోరాడే వాళ్లు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి గళం వినిపించాలని భావితరాలకు బంగారు బాట ఏర్పడాలంటే రాజంపేటను జిల్లా కేంద్రంగా సాధించుకుందామని వారు తెలియజేశారు. ముందుగా చిట్వేలి మూల రోడ్డు శివాలయం వద్ద నుండి రాజంపేటకు బయలుదేరారు. ఇందులో ముఖ్య నాయకులు కూడా పాల్గొనడం విశేషాన్ని సంతరించుకుంది.రాజంపేటలో నిరసన అనంతరంరాజంపేటజిల్లాకేంద్రసాధన సమితి ఆధ్వర్యంలో రాజంపేట సబ్ కలెక్టర్ కి వినత పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోరమణ,వెంకట సుబ్బయ్య,భరత్,మణికంఠ,చిట్వేలి ప్రజలు పాల్గొన్నారు.

# కలిబండలో టమోటో ప్రోసెసింగ్ యూనిట్స్ సమస్యలపై చర్చ



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని కలిబండ గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ సమాఖ్య నందు ఎస్ఇఆర్ పి మూర్తి డిఆర్‌డిఏ డిపిఎం గంగార్జున టమోటో రైతులతో మాట్లాడుతూ ప్రోసెసింగ్ యూనిట్ల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారు వివరించారు అలాగే సాసులు మరియు పికిల్స్ తయారు చేయుట గురించి ఇంకను వేల్యూ ఎడిషన్ పైన చర్చించి ట్రేడింగ్ ప్రొసెసింగ్ పైన రైతులకు తెలియజేయడం జరిగినట్లు రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు టమోటో రైతులుసీసీలు నాగరాజు రెడ్డి వివోఏ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ ఇంజినీరింగ్‌లో ఒక వారం ఎఫ్‌డిపి పోస్టర్ విడుదల

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రో–చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించనున్న "సస్టైనబుల్ ఇన్నోవేషన్స్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్" అనే ఒక వారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డి పి) పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఈ పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి కి, అలాగే ఏఐటీఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ కి అందజేశారు.ఈ సందర్భంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎన్. ఆర్. గౌతమీ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ఐఐటి మద్రాస్, ఐఐటి హైదరాబాద్, ఐఐటి తిరుపతి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎన్ఐటి వరంగల్,



ఎంఐటీఎస్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థల నిపుణులు, అలాగే ప్రముఖ పరిశ్రమల నుండి అనుభవజ్ఞులు పాల్గొని సెషన్లు నిర్వహించనున్నారని తెలిపారు. ఈఎఫ్‌డిపి ద్వారా అధ్యాపకులకు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లు, సస్టైనబుల్ కన్స్ట్రక్షన్ పద్ధతులు, పర్యావరణ హిత ఇంజినీరింగ్ సొల్యూషన్‌లు, ఆధునిక నిర్మాణ సాంకేతికతలు, భూకంప నిరోధక డిజైన్, జలవనరుల నిర్వహణ, మరియు అడ్వాన్స్‌డ్‌సాఫ్ట్‌వేర్‌టూల్స్‌పైప్రాయోగిక అవగాహన లభించనుందని వివరించారు. అదనంగా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి, కొత్త పరిశోధన దారులు, మరియు అకాడమిక్ నాణ్యత పెంపుకు ఈఎఫ్‌డిపి ఎంతో దోహదం చేయనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్‌విభాగంలోనిఅన్నిబోధన సిబ్బంది పాల్గొనడం ద్వారా, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, పరిశ్రమ–అకాడెమిక్ సంబంధాలను బలపర చడం, మరియు భవిష్యత్ పరిశోధనా అవకాశా లను విస్తరించడం సాధ్యమయ్యే అవకాశముంది. ఈ ఎఫ్డిపి ద్వారా విభాగం సస్టైనబుల్ టెక్నాలజీ ఆధారిత బోధనలో ముందంజలో నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చాకిబండ గ్రామంలో సమస్యలు పరిష్కరించండి



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని చాకిబండ గ్రామంలో బుధవారం మండల ఇన్చార్జి మూగి రెడ్డప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామస్తులంతా పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను డీలర్ హర్షద్ ఇన్చార్జి రెడ్డప్పకు తెలియ చేశారు చాకబండ గ్రామంలో గత ప్రభుత్వంలో రైతుల భూములు ఆక్రమాలకు గురైనట్లు వాటిని తిరిగి సంబంధిత రైతులకు కేటాయించాలని అలాగే గ్రామంలో 400 మంది కుటుంబాలకు పక్కా గృహాల కోసం ఆన్లైన్ చేయడం జరిగిందని అందులో ఇంటి స్థలాలు లేనటువంటి వందమందికి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని వారికి కేటాయించి అక్కడ పక్కా గృహాలు నిర్మించాలని ఆయన కోరారు గ్రామంలో గ్రామంలో కొత్తగా ఆన్లైన్ చేసుకున్నటువంటి పింఛన్లను ఇవ్వాలని ఆయన ఈ సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి హరినాథ్ రెడ్డి కార్తీక్ సుబ్బారెడ్డి ముబారక్ ఖాదర్ బాషా రఘునాధ రెడ్డి కుమార్ అక్రమ్ రమణ రాజేంద్ర తదితరులు పాల్గొని ఈ సమావేశంలో జయప్రదం చేసినట్లు ఆయన తెలిపారు.

# క్యాన్సర్ భాదితుల పట్ల దాతృత్వం చాటుకున్న శ్రావణి

- సంవత్సరం వ్యవధిలో రెండవసారి కేశాల దానం
- హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ ప్రశంసలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్,సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతోపాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లికు చెందిన శ్రావణి కేశాల దానం చేశారు.కేశాలు దానం చేసిన శ్రావణికు ప్రశంస పత్రంతోపాటు పూలమొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించారు.ఈ సందర్భంగా




హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ సంవత్సరం వ్యవధిలోనే రెండవ సారి కేశాలు దానం చేసిన శ్రావణికు అభినందనలు తెలిపారు.కేశాల దానంలో ఇప్పటికి 75 మంది కేశాలు దానం చేశారని,కేశాలు దానం చేస్తున్నమహిళలు,చిన్నారులుపలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,క్యాన్సర్ భాదితులకు తమ సంస్థ ఉచితంగా విగ్గులు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.కేశాలు దానం చేసిన శ్రావణి మాట్లాడుతూ క్యాన్సర్ భాదితులకు కేశాలు దానం చేయడం తనకు చాలా గర్వంగా ఉందని,ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సునీల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఏజెంట్లకు ప్రోత్సాహక దిశగా చర్యలు

### ఎనిమిదో తేదీలోపు ప్రతి ఏజెంట్ ఒక పాలసీ సేల్స్ లక్ష్యం




**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం ఎల్ఐసీ మేనేజర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో పీలేరు ఎల్ఐసి కార్యాలయం నందు జీవన బీమా ఏజెంట్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, తన సిబ్బందితో కలిసి ప్రతి ఏజెంట్ ఎనిమిదో తేదీ బుధవారం లోపు తప్పనిసరిగా ఒక పాలసీ సింగిల్ చేయాలని సూచించారు. నిరుత్సాహంగా ఉన్న ఏజెంట్లను గుర్తించి, వారికి ఉత్తేజం కలిగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా జీవనామా మరియు జీవన్ సరళ యోజనలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని రాధాకృష్ణ ఈ సందర్భంగా వివరించారు. ఏజెంట్లు సంకల్పంతో ముందుకు సాగి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.జీవన్ లాబ్, న్యూ జీవన్ ఆనంద్, జీవన్ ఉమాంనగ్,అమృతబాల్.ఎఐసి ఏజెంట్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పిరామకృష్ణజనరల్ సెక్రటరీగా మధుసూదన్ రెడ్డి కార్యదర్శిగా కె.వి.ఆర్ కెవిరమణనుఎన్నుకున్నారు.కార్యక్రమంలో సంజీవరెడ్డి సుబ్బారావు డివిజనల్ ప్రెసిడెంట్ డివిజనల్ సెక్రటరీ సతీష్ బాబు పాల్గొన్నారు.



## కోడూరులో దివ్యాంగుల దినోత్సవం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల పాఠశాల నందు దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ బిస్కెట్లు పంచిపెట్టిన కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయుకులతో పాటు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ కొప్పుల శంకరయ్య వైసీపీ మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వైసిపి బీసీ సెల్ సభ్యులు పెనుగొండ సుబ్బరాయుడు. వాసా బాబు వైసీపీ యూత్ పురుషోత్తం రాయల్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బత్యాల సహృదయంతో చేసిన సేవలు మరువలేనివి

### రెడ్డివారిపల్లె గ్రామస్తులు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులుచొరవతోఅలుగుపారుతున్నరెడ్డివారిపల్లి చౌడవరం చెరువు పరవళ్ళు తొక్కుతున్న చెరువు అలుగు ఆనందంతో వెల్లి విరిసిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు తెలియజేశారు. ఈ మండలంలో రెడ్డివారిపల్లి గ్రామానికి సంబంధించిన చౌడవరం చెరువు లో వరద నీరు రాక గ్రామస్తులు విలపిస్తూ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు దృష్టికి తీసుకురావడంతో ఏటిలో వృధాగా వెళుతున్నవరద నీటిని ఆయనసొంతనిధులతో చెరువులోకి మళ్లించిన విషయం అందరికీ తెలిసిందే. గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఆ వరద నీటితో చెరువు నిండి పరవళ్ళు తొక్కుతూ అలుగు పారడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవు. ఈసందర్భంగాఆచెరువుకిసంబంధించి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు బత్యాల చంగల్ రాయలుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలి



**పీలేరు మేజర్ న్యూస్ :** భవిత పాఠశాల పీలేరు నందు బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పీలేరు భవిత పాఠశాలలో చైర్మన్,11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడో తేదీన జరుపుకుంటున్నామని, సందర్భంగా దివ్యాంగుల పిల్లల శ్రేయస్సును వారి అభివృద్ధిని కోరుతూ అన్ని రంగాలలో ప్రోత్సహించడం లక్ష్యంగా అన్ని కార్యక్రమాలను అందే విధంగా చూడాలని, సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధిని అందిస్తున్నది. వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సామాజిక అభివృద్ధిలో వీరిని కలుపుకొని పురోగతిని పెంపొందించాలని అన్నారు. అంగవైకల్యం ఉన్నవారు అపోహ పడకుండా ధైర్యంగా అన్ని రంగాల్లో దూసుకుపోవాలని వారికితల్లిదండ్రులప్రోత్సాహం కూడా అందించాలని,అలాగేస్కూల్ అధ్యాపకులు వారికి అందుతున్న సౌకర్యాలను సరైన సమయంలో వారికి చేరే విధంగా చూడాలని, విద్యార్థులకు ఆట పోటీలు నేర్పించాలనిఅప్పుడేవిద్యార్థులు తగిన సమయంలో అన్ని రంగాలలో వస్తారని తెలియజేశారు. కాబట్టి ఇలాంటి విద్యార్థులను అందరూ ప్రోత్సహించాలని తెలియజేశారు.తరువాతఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకి విద్యార్థులకి బహుమ తులు ప్రధానం చేశారు, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జియావుద్దీన్ షేక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పీలేరు మండలఅభివృద్ధిఅధికారిశివ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి, మెయిన్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులుజైపాల్ రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్‌లలితకుమారి,భవితపాఠశాల ఉపాధ్యాయులుసుబ్రహ్మణ్యంధరణిజ, సి ఆర్ పి మురళీధర్ రాజు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఏఎంసి చైర్మన్ శివరాం రాయల్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ పేర్కొన్నారు.మదనపల్లె రూరల్ మండలం,కొత్తవారిపల్లి-1లో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు.రైతుల పాడి ఆవులకు ఇన్సూరెన్స్,సబ్సిడీ వేరుశనగ కాయలు,యూరియా అందజేయడం జరుగుతుందన్నారు.రైతులకు వ్యవసాయంలో మెళుకవలపై అవగాహన కల్పించడమే రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన




తెలిపారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వరంగల్ శివరాం రాయల్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగులో నూతన సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు రూ.20 వేలు అందజేస్తూ వారికి అండగా నిలుస్తోందన్నారు.రైతులను రారాజులు చేయడమే ఓటమి ప్రభుత్వం సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్,ఉద్యానవన శాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు సూదిళ్ల సుధాకర్,పోతపోలు వెంకటేష్ పాల్గొన్నారు.

## పంచ సూత్రాలను రైతులు పాటించి రైతులు మెరుగైన వ్యవసాయం చేయాలి

### - రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం - ఏడిఏ శ్రీలత టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** రైతున్న మీకోసం వర్క్ షాప్ సమావేశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల నుండి నిర్వహించగా సుండుపల్లి 2 ఈడిగపల్లి పల్లి రైతు భరోసా కేంద్రంలో అలాగే మాచిరెడ్డి గారి పల్లి గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రం ఎదురుగా ప్రత్యేక ఏర్పాట్లతో రైతన్న మీకోసం వర్క్ షాప్ సమావేశాన్ని నిర్వహించారు. సుండుపల్లి సచివాలయం 2 నందు సహాయ వ్యవసాయ సంచుకులు శ్రీలత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశించిన ఐదు పంచు సూత్రాల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులు పలు సమస్యలు తెలియజేస్తూ పంటలు వేసిన రైతుల పొలాల్లో అడవిపందుల బెడతా ఎక్కువగా ఉండటం వలన పంటలకు చాలా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం సోలార్ ఫినిషింగ్ 9% సబ్సిడీ ధర ఇవ్వాలని ప్రజాప్రతినిధులు రైతులు సహాయ వ్యవసాయ సంచుకులు శ్రీలత తెలియజేశారు.

రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం...

సుండుపల్లి 2, మాచిరెడ్డి గారి పల్లి గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రాల వద్ద మొదటిసారిగా సుండుపల్లి మండల బాధ్యతలు చేపట్టిన చప్పిడి రమేష్ నాయుడుకి, అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ నాయుడు కి గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి నాయక్, టిడిపి నాయకుడు రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణ సంచాలను పేలుస్తూ, అధ్యక్షుడు పైన రాష్ట్ర అధికారి ప్రతినిధి పైన పూల వర్షం కురిపిస్తూ మంగళ వాయిద్యాల నడుమ రైతన్న మీకోసం వర్క్ షాప్ సమావేశానికి ఆహ్వానించారు. ఈసమావేశానికిహాజరైన అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ నాయుడు మాట్లాడుతూ రైతును రాజుచేయడమేముఖ్యమంత్రి ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని అందుకోసమే రైతన్న మీకోసం వర్క్ షాప్ లో సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నో పంటల పైన గిట్టుబాటు ధరను ప్రకటించిందని అలాగే సబ్సిడీలు కూడా అందిస్తుందని తెలిపారు. అందుకోసమే రైతన్న మీకోసం వారవోత్సవాల్లో భాగంగా మీ గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రాల్లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి రైతు వ్యవసాయం పైన అవగాహన కలిగి ఉండి పంటలను బాగా పండించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.

సాంప్రదాయబద్ధంగాఎద్దులబండిపై ఊరేగింపు....

మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచా యతీలో గ్రామ అధ్యక్షుడు రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో సాంప్రదాయకంగా అవలంబిస్తున్న ఎద్దుల బండిని ఏర్పాటు చేసి ఎద్దుల బండి పైన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడుని అధికార ప్రతినిధి మహేష్ నాయుడుని ఊరేగింపుగా రైతన్న మీకోసం వర్క్ షాప్ సమావేశ ప్రాంగణంలోకి పూలను చల్లుతూ, బాణ సంచాలను పేలుస్తూ మంగళ వాయిద్యాలతో వచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, వెటర్నరీ డాక్టర్, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్, టిడిపి నాయకులు శివకుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు,అమర్నాథ్‌నాయుడు, శివారెడ్డి, మహబూబ్ బాషా, రెడ్డి శేఖర్, ఎంపీటీసీ నాగేశ్వర, నీటి సంఘం చైర్మన్ ఆనంద రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు రమణ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బరామయ్య, రెడ్డి నాయక్, జనసేన నాయకులు రెడ్డి రాణి, రామా శ్రీనివాసులు,మాచి రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ఆనంద్ నాయక్, జయరాం నాయక్, సుధాకర్ రవికుమార్, అమ్మనాయక్, బీలు నాయక్,చరణ్, మల్లికార్జున,సుబ్బరాయుడు,ఎల్లయ్య, పశు వైద్యులు డాక్టర్ రవికుమార్, ఆర్కే సిబ్బంది,పలు గ్రామాలను రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరపాలి



**సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**రామాపురం, మేజర్‌న్యూస్** : జిల్లా మైనింగ్ శాఖలో నెలకొన్న అవ్యవస్థలు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, అన్నారు, బుధవారం స్థానిక సిపిఐ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, అక్రమంగా తరలిస్తున్న, మట్టి, ఇసుక, రేవు మరియు రాయి తవ్వకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తింటున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం బాధాకరం.అక్రమ మైనింగ్‌పై వెంటనే ప్రత్యేకవిచారణ కమిటీను ఏర్పాటు చేసి, మైనింగ్ అధికారులనిర్లక్ష్యం,అవినీతిఆరోపణలపై పారదర్శకమైన దర్యాప్తు జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలి. గ్రామాల వద్ద రాత్రివేళ జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు పోలీసు-మైన్ శాఖ సంయుక్త దళాలను ఏర్పాటు చేయాలి. అక్రమ మైనింగ్ వల్ల పాడైపోయిన రహదారులు, నీటి వనరులు, వ్యవసాయ భూములను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి. ప్రజలకు నష్టం కలిగించే మైనింగ్ అనుమతులను రద్దు చేసి, స్థానిక ప్రజల అభిప్రాయం తీసుకునే విధానాన్ని అమలుచేయాలి.జిల్లాప్రజలుఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించకపోవడం మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, పి ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పరిశుభ్రత కుటమి ప్రభుత్వ లక్ష్యం.. పోతుల సాయినాథ్

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండలంలోనీ నాయనచెరువుపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఎన్ఎస్-ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా గ్రామ పరిశుభ్రత,ఆరోగ్యం మరియు వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామ అభివృద్ధి పరిశుభ్ర లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా తమ




గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే నియోజక వర్గంలో ప్రతి గ్రామ పరిశుభ్రత, ఆరోగ్యం గురించి విద్యార్థులు మరింత ప్రజలు తెలియ జేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రభాకర్ మరియు ఎన్ ఎస్ ఎస్ పిఓ శివరామయ్య , వైస్ ప్రిన్సిపల్ అల్తాఫ్ భాను, కళాశాల సిబ్బంది బి అమరావతి, పి నోములమ్మ ,సీనియర్ నాయకులు పోతుల హరినాథ్,పూజారి సురేంద్ర, జగడం అనిల్,తోట చంద్రమోహన్, నాగేంద్ర,రాకేష్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న నిమ్మనపల్లెలో మెగా పేరెంట్స్ మీట్



**- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో,ఎంఈ ఓ**

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్** : నిమ్మనపల్లిలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 5 అనగాశుక్రవారంమెగాపేరెంట్స్ మీట్ నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారిణి ఎం.పద్మావతి,ఎంపిడిఓ ఫక్రుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించారు.పాఠశాల సౌకర్యాలు, విద్యార్థుల హాజరు,విద్యా ప్రమాణాలను సమీక్షించారు.అధికారులుప్రత్యేకంగా ఎస్ఎస్‌సి విద్యార్థులతోముఖాముఖి నిర్వహించి పరీక్షలపై దృష్టిసారించి చదువులో ముందంజ వేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ పక్రుద్దీన్ మాట్లాడుతూ చదువుతీరు,పరీక్షా సిద్ధత, లక్ష్యాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు .క్రమశిక్షణ, పట్టుదలదో చదివితే అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చునన్నారు.అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తుతీర్చిదిద్దడంలోతల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని,పిల్లలహాజరు,చదువుపట్ల తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణం,తరగతిగదులనుపరిశీలించి అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు.మెగా పేరెంట్స్ మీట్ నిర్వహనపై సిబ్బందితో చర్చించారు. అనంతరం పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు నాదిర్షావలిమాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుం దన్నారు.పేరెంట్స్ మీటింగ్‌ను పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఫయాజ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు శాతానికి రిజర్వేషన్లు పెంచాలి - ప్రత్యేక ప్రతిభావంతుల సంఘం నాయకులు డిమాండ్**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
బధిరులు,ప్రత్యేక ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించు కున్నారు. బుధవారం స్థానిక బేబీ వెల్కమ్ హోమ్ రెడ్ క్రాస్ భవనంలో జరిగిన ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి టిడిపి ప్రత్యేక ప్రతిభావంతుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల వెంకటరమణ నాయుడు, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మౌలాలి, ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప,మదనపల్లి మండల అధ్యక్షులు నరసింహులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కంచర్ల వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన వికలాంగు లందరికీ ప్రభుత్వం ఇంటి నివేశ స్థలాలు,పక్కాగృహాలు మంజూరు చేసి కట్టించి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా వికలాంగులకు సదరన్ క్యాంపులలో ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలని కొరారు.వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం పెన్షన్ మొత్తం పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు నుండి ఐదు శాతానికి రిజర్వేషన్లు పెంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులు తమ కార్యక్రమాలను నిర్వహించుకోవడం కోసం మదనపల్లి కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయాలని కోరారు. ఐటియుసి డివిజన్ కన్వీనర్ గొంగడి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులను సకలాంగులతో సమానంగా చూస్తు ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులుఎదుర్కొంటున్నన్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని బ్యాక్లాగ్‌పోస్టులభర్తీలోఅన్నిస్థాయిల్లో వికలాంగులకు సమానమైన అవకాశాలు కల్పించా లన్నారు. దివ్యాంగులకుత్రీవీలర్స్ మంజూరు విషయంలోనూ 85 శాతం వికలత్వాన్ని కలిగి ఉంటేనే ఇస్తామని వారికి రెండువిధాలా ప్రయోజనాలు ఇస్తూ, మిగిలినవారినివిస్మరించడంబాధాకరమన్నారు. వికలాంగులందరికీ అర్హతను బట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందించాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో బధిరులు,ప్రత్యేక ప్రతిభా వంతుల సంక్షేమసంఘంసభ్యులు రెడ్డెమ్మ, ఓబుల పతి, రాజమ్మ,శంకరతోపాటుపలువురు పాల్గొన్నారు.



# కూలీలకు భోజనం ప్యాకెట్‌లను పంపిణీ చేసిన భోళా శంకర్ సేవా సమితి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు దీత్వా తుఫాన్ కారణముగా రైల్వే కోడూరులో 6 రోజులనుంచి కురుస్తున్న వర్షాలకు రోజువారి కులిలు పనులు లేక రెక్క ఆడితే గాని డొక్క ఆడని పరిస్థితుల్లో ఉన్నా నిరు పేదలకు రైల్వే కోడూరు లోని ఓంటెలనగర్కు చెండిన నిరుపేద కుటుంబలకు భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మండల నాగేంద్ర మరియు కమిటి సభ్యులు అధ్వర్యంలో సుమరు 50 మంధికి భోజనం ప్యాకెట్ లను పంపిని చేసిన భోళా శంకర్ సేవా సమితి ఈకార్యక్రమములోపాల్గోనవారు చెన్నంశెట్టి రమేష్ బాబు, వాస బాబు, కొప్పల శంకరయ్య తన్నీర్ ఆంజనేయులు, పెనుకొండ సుబ్బరాయుడు, శేఖర్ చెన్నంశెట్టి పురుషోత్తం తధితరులు పాల్గొన్నారు.

# ఓసూరి కిరణ్ కుమారుని సన్మానించిన భాజపా నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఓసూరి కిరణ్ కుమారుని బుధవారం బిజెపి కార్యాలయంలో మదనపల్లి మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.మండల అధ్యక్షులు పాపన్నగారి కృష్ణప్ప అధ్యక్షతన ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బండి ఆనంద్ మాట్లాడుతూ రైతుల సమస్యలపైన,రైతులకు రుణాలు విరివిగా ఇప్పిం చడంలో,అలాగే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో,మార్కెట్ యార్డు అభివృద్ధికి తోడ్పడి,పడమటి ప్రాంతం రైతుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.భారతీయ జనతా పార్టీలో నిస్వార్థమైన సేవలందిస్తున్న ఓసూరి కిరణ్ కుమార్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాలసుబ్రమణ్యం యాదవ్,నటరాజ్,మురళి,అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేట మండల విద్యాశాఖ నోటిఫికేషన్

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** ఈ విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినది. పుల్లంపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బావికాడ పల్లెలో స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఖాళీగా ఉన్నది. ఇందుకు అర్హులు:బీఎస్సీ, బీఈడీ ( బయోలాజికల్ సైన్స్ మెథడాలజీగా) ఉండాలి.ఏపీ టెట్ ఉత్తీర్ణులై ఉండాలి. మండలంలో రెండు ఎస్జీటీ పోస్టులకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లు అవసరమున్నవి. టీ కమ్మపల్లి,దేవసముద్రంపోస్టులకుఅర్హులుగాఇంటర్మీడియట్ తో పాటు టిటిసి, డి ఈ డిమరియు ఏపీ టెట్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత అప్లికేషన్ ఫారంను ఈనెల 05.12.2025 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపల ఎంఈఓ కార్యాలయానికి చేర్చవలెననీ విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

# ఎస్టియు మండల అధ్యక్షుడుగా ఏ.అసనుల్లా ఏకగ్రీవం..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల ఎస్టియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా ఏ.అసనుల్లా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా నాయకులు వై.సాంబశివ తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో జరిగిన మండల ఎస్.టి.యు ఎన్నికలలో అధ్యక్షుడుగా యసనుల్లా, గౌరవ అధ్యక్షుడిగా పి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా డి.వెంకట నరసప్ప, కోశాధికారిగా డి.పవన్ కుమార్‌రెడ్డి,సి.పి.ఎస్‌కార్యదర్శిగా ఎస్. నాగరాజు, ఉపాధ్యక్షులుగా డి.వెంకట్ కుమార్, యుగంధర్, మహిళా కార్యదర్శిగా ఎం.పద్మారాణి, జిల్లా సభ్యులుగా ఆర్.రమేష్‌రెడ్డి,వై.సాంబశివ,డి.కృష్ణయ్య, ఎం.వెంకటరమణ, జి.చంద్రశేఖర్, కె.రెడ్డెప్పరెడ్డి, సి.ఈశ్వర్ రెడ్డి, డి.మోహన్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులసమస్యలపరిష్కారానికితమవంతుపూర్తిసహకారం అందిస్తామని నూతన కార్యవర్గం చేత జిల్లా నాయకుడు వై.సాంబశివ ప్రమాణం చేశారు.



# జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని చేపట్టిన భారీ ర్యాలీ

## జేఏసీ పిలుపు ఇచ్చిన ర్యాలీ విజయవంతం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని చేపట్టిన భారీగా ర్యాలీ నిర్వహించారు.రైల్వే కోడూరు రాజంపేట నాయుకులు, నియోజకవర్గ ప్రజలు, జేఏసీ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఓల్డ్ బస్టాండ్ నుండి భారీ ర్యాలీగా వెల్లి సబ్ కలెక్టర్ భావన కి వినతిపత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లాకు రాజంపేటే కేంద్రం కావాలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు.అన్నమయ్య జిల్లాకు రాజంపేట కేంద్రంగా చేయాలని రాజంపేటలో బుధవారం రైల్వేకోడూరు, రాజంపేట జేఏసీ సభ్యులు చేపట్టిన భారీ ర్యాలీకి ముఖ్యఅతిథిలుగా టిడిపి ఇన్చార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ పాత బస్టాండ్ కూడలి నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని అదేవిధంగా మాకు న్యాయం జరగాలి. అన్ని వసతులు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని అంటూ నినాదాలతో ర్యాలీ ఆద్యంతం మారు మోగిపోయింది. రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ భావన కి రాజంపేట రైల్వే కోడూరు జేఏసీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వినతిపత్రం అందజేసిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్ని వసతులుతో కూడిన రాజంపేట జిల్లా కేంద్రంగా ఉండడం సమంజసం అని, బ్రిటిష్ కాలం నాటి భవనాలు, రోడ్డు, రైలు మార్గాలు ఇలా అన్ని వసతులు కూడిన రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తూ, మంగళవారం





టిడిపి ఇన్చార్జి,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ని కలిసి అన్నమయ్య జిల్లాలో రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు, రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ, రైల్వే కోడూరు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ జేఏసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో పాల్గొన్నారు.







# యువతకు ఉద్యోగ కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి - మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన - శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహణ



**రాయచోటి,మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా రాయచోటి: రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మెప్మా-నిపుణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అభ్యర్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థినీ-విద్యార్థులకు మౌలిక వసతులను అందిస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే అనేక పరిశ్రమలను స్థాపించి యువతకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది" అని తెలిపారు.అన్నమయ్య జిల్లా డీఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, మొత్తం 600 మంది అభ్యర్థులు హాజరై ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారని వివరించారు. వెనుకబడిన ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలోని యువత ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి పి.లక్ష్మీదేవి మాట్లాడుతూ, అభ్యర్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని వృత్తిలో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు.శ్రీ సాయివిద్యాసంస్థలఅసిస్టెంట్డైరెక్టర్డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మెగా జాబ్ మేళా నిర్వహణకు తమ సంస్థను వేదికగా ఎంచుకున్నందుకు ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు. అభ్యర్థులు, కంపెనీ ప్రతినిధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందించామని తెలిపారు.ఈ మేళాలో ఎంపికైన 270 మంది అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేయడం విశేషం.కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ జీ. రవి, నిపుణ ఆపరేషన్ మేనేజర్ కార్తీక్, అన్నమయ్య జిల్లా డిపిఎంయు మెప్మా సిబ్బంది, రాయచోటి-రాజంపేట-మదనపల్లి పురపాలక మెప్మా విభాగాల సిబ్బంది, ఇంజనీరింగ్ కళాశాల బోధనా-అబోధనా సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే కోడూరు ప్రజల బాధలు కూడా పట్టించుకోండి

## రాజంపేట జిల్లా కేంద్రం చేయాలి - సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన పంతగాని






**రాజంపేట, మేజర్న్యూస్** : జిల్లా విభజన సమయంలో గత ప్రభుత్వం అనుసరించిన అనాలోచిత నిర్ణయాలతో రైల్వే కోడూరు ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారని, తిరిగి మదనపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత కూడా రాజంపేట జిల్లా కేంద్రం చెయ్యకపోతే భవిష్యత్తులో రాజంపేట రైల్వే కోడూరు ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, అన్ని వనరులు ఉన్న రాజంపేట జిల్లా కేంద్రం చేస్తే రైల్వే కోడూరు ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పుతాయని, రవాణా సౌకర్యాలు కూడా సరిగ్గా లేని ప్రాంతాలకు తమ ప్రజలు రైతులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడతారని, ఇప్పటివరకు రైల్వే కోడూరు క జరిగిన అన్యాయం చేయాలని , ఇకపై అయినా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించి రైల్వే కోడూరు ప్రజలకు కూడా అనుగుణంగా ఇక్కడి ప్రజల అభిప్రాయాలకు విలువనివ్వాలని టిడిపి రాష్ట్ర సాంస్కృతి విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్ బుధవారం రాజంపేటలో జిల్లా కేంద్ర సాధన జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో పాల్గొని రాజంపేట సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.



# రైతన్న మీకోసం వర్క్ షాప్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**వీరబల్లి ,మేజర్ న్యూస్** : రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రైతన్న మీకోసం వీరబల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియజేశారు. మామిడి రైతుల కోసం కోల్డ్‌స్టోరేజ్‌నిఏర్పాటుచేయాలని,గంగనేరు ప్రాజెక్టు ను కాలువ ద్వారా వెలిగల్లు నీటితో నింపాలని , మామిడి రైతులకు ప్యాక్ హౌస్ లు అదనంగా మంజూరు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు బానుగోపాల్ రాజు కలెక్టర్ దృష్టికితీసుకు రావడం జరిగింది.అందుకుఆయన సానుకూలంగా





స్పందించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ , ఎంపీడీవోతోపాటుఅగ్రికల్చర్ ఏఓ, సొసైటీ ప్రెసిడెంట్అమరే శ్వర్ రాజు, మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి,సీనియర్‌నాయకులునాగసుబ్బయ్య నాయుడు, క్లస్టర్ చలపతి,జనసేన మండల కన్వీనర్ వెంకటేష్,సొసైటీడైరెక్టర్‌లక్ష్మి రెడ్డి, రమేష్, రైతులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరు కోర్టుకు ఏజీపీగా భవానీ శంకర్ నియామకం



**పీలేరు మేజర్న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా భవానీ శంకర్‌ను ప్రభుత్వం నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పీలేరు కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయనను మూడేళ్ళ కాలపరిమితితో నియమించినట్లు రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి తెలిపారు. ఈ నియామకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
ANNAMAIAH
అన్నమయ్య జిల్లా
గురువారం
4 డిసెంబర్ 2025


# నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సాగుభూమిని పంపిణీ చేయాలి

## జనవరి 4న జరిగే భూ పోరాట సదస్సును జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట మండలంలోని బీరంగి గ్రామంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదలు తదితర భూమిలేని వ్యవసాయ కూలీలకు ఒక్కొక్క కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున సాగు భూమిని పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు బీరంగి గ్రామంలోని మొరవపల్లి ఎస్సీ కాలనీ నందు, సిపిఐ బీరంగి శాఖ సమావేశం, శాఖ కార్యదర్శ పి.నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టి. కృష్ణప్ప,నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,మండల కార్యదర్శి జి. రఘునాథ్ లు హాజరై ప్రసంగించారు.బీరంగి గ్రామంలో వందల ఎకరాల ప్రభుత్వ మిగులు భూములు పెద్ద పెద్ద



భూస్వాముల కబంధ హస్తాలలో పెట్టుకొని అనుభవించుకుంటూ ఉన్నారని, వారి చెర నుంచి సదరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంచాలని అన్నారు. గ్రామంలో సొంత ఇల్లు లేని పేదలు చాలామంది ఉన్నారని వారందరికీ మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి పక్కా గృహ నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేయాలని, అలాగే గత మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంవృద్ధాప్య, వితంతు,వికలాంగ,ఒంటరి మహిళ, డప్పు కళాకారులు తదితర పింఛన్లను పంపిణీ చేయడం లేదని,వెంటనే వీరందరికీ నూతన పింఛన్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2026 సంవత్సరం జనవరి 4వ తేదీన బీరంగి గ్రామంలో సోంపురాళ్ల మిట్ట వద్ద భూ పోరాట సదస్సు జరుగుతుందని, ఈ యొక్క సదస్సుకు సిపిఐరాష్ట్రపార్టీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం,రైతుసంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా పార్టీ నాయకులందరూ కూడా హాజరవుతున్నారని,ఈయొక్కసదస్సులో పేదలం దరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులుజి.లక్ష్మన్న,జి.శంకర,ప్రసాదు, గంగన్న, వెంకటరమణ,వెంకటేష్, నాగరాజు, వెంకటేష్, మంజుల,మమత,కదిరప్పతదితరులు పాల్గొన్నారు.

# పీలేరు పట్టణంలో ఫ్లైఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన తక్షణమే పూర్తి చేయాలి

## పీలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలి...సీపీఐ డిమాండ్

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణ లో మదన పల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డులో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కాక పట్టణ ప్రజలు వాహణ దారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని యుద్ధ ప్రాతిపదికనఫ్లైఓవర్ పనులు పూర్తి కావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ ,సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ పీలేరు నియోజవర్గ కార్యవర్గ సమావేశం నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల జీవనోపాధి, వ్యాపారాలు, అత్యవసర సేవలు అన్నీ దెబ్బతింటున్నాయని ఆరోపించారు ఇది ప్రభుత్వ నిర్వాహక లోపానికి స్పష్టమైన నిదర్శనమని ఆరోపించారు . ప్రజల శ్రేయస్సు పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఫ్లైఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పీలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిరోడ్లు, డ్రైనేజ్, పట్టణ సదుపాయాల అభివృద్ధిని వెంటనే ప్రారంభించాలని కోరారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సాధారణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అత్యవసర చర్యలుతీసుకోవాలని.కూలిన చెట్లు, పొంగిపొర్లుతున్న వాగులు-వంకలు, నిల్వ నీటితో సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీలలో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.వర్షాల ప్రభావంతో



తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకునేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే వ్యవసాయ శాఖ అధికారి బృందాలను పంపి నష్టాలను అంచనా వేసి రైతులకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మదనపల్లి జిల్లా ఏర్పాటు, పీలేరు డివిజన్ ఏర్పాటుకుప్రభుత్వానికిఅభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహయ కార్యదర్శి నరసింహులు,పి.వి రమణ, శ్రీనివాసులు, బేబీ,రమణ తదితరులు పాల్గొన్నారు

# వీఆర్‌ఏల సమస్యలు పరిష్కారానికి 5న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా : వీఆర్ఏ సంఘం పిలుపు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్,గ్రామసేవకులు,వీఆర్ఏ సంగం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, డిసెంబర్ 5న అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకి ధర్నా నిర్వహిస్తున్నట్లు, వీఆర్ఏలందరూ పాల్గొని జయప్రదంచేయాలని,వీఆర్ఏసంఘం అధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, వీఆర్ఏసంఘం,జిల్లా ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా, వీఆర్ఏలకు ఒక్క రూపాయి కూడా వేతనం పెరగలేదు అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం అమలు చేయలేదన్నారు, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా వీఆర్ఏ సమస్యలు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ మాదిరి, పేస్ కే అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అర్హత ఉన్నవారికి, వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్, ప్రమోషన్లు ఇవ్వాలి.అటెండర్ ,వాచ్మెన్, డ్రైవరు, పోస్టులకు20శాతం నుండి, 70 శాతం ప్రమోషన్ కోటను పెంచాలి.ఏళ్లతరబడిపనిచేస్తున్న నామినీలను రెగ్యులర్ చేయాలి. అక్రమ డ్యూటీలు రద్దు చేయాలి.సర్వే పేరుతో ఇతర గ్రామాలకు వేయడం రద్దు చేయాలి. కాళీ పోస్టులు భర్తీలో, నోటిఫికేషన్ విడుదలనుఆపుచేయాలి,వీఆర్ఏలతోనేభర్తీ చేయాలి. తదితర సమస్యల పైన వీఆర్ఏలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




# జిల్లా కేంద్రం కోసం ఎందాకైనా : ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ఉపేక్షించేది లేదు



## – రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిందే – జనసేన పార్లమెంటు నాయకులు అతికారి కృష్ణ

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట జిల్లా కేంద్రం సాధించడం కోసం ఎందాకైనా వెళ్తామని, ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ఉపేక్షించేది లేదని, ఆరు నూరైనా రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిందేనని రాజంపేట పార్లమెంట్ జనసేన నాయకులు అతి కారి కృష్ణ తెలియజేశారు. బుధవారం రాజంపేటలో జరిగిన ర్యాలీకి ఆయన పెద్ద ఎత్తున జనసైనికులను ముందుండి నడిపించారు. ముఖ్యంగా సిద్ధపటం, ఒంటిమిట్ట మరియు ఇతర మండలాల నుండి జనసైనికులను ర్యాలీలో పాల్గొనేలా కృషి చేశారు. అలాగే వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు కూడా చేసి రాజంపేట జిల్లా కేంద్రానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఊరు వాడ జిల్లా కేంద్ర సాధన కోసం ముందుకు కదలాలని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. పార్లమెంటు కేంద్రంలో జిల్లా కేంద్రంగా ఉండాలని ఆలోచన ఉన్న స్వార్థ ప్రయోజనాల కోసం తమ గొంతు నొక్కుతున్నారని, ఇకపై ఊరుకునే ప్రసక్తి లేదని, అన్ని అర్హతలు అవకాశాలు ఉన్న రాజంపేటకు జిల్లా కేంద్రం హోదా కల్పించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, ఇప్పటికే అభివృద్ధిలో వెనుకబడి ఉన్న రాజంపేటకు భవిష్యత్తు ఉండాలంటే జిల్లా కేంద్రంగా ప్రకటించాలనిఆయనతెలియజేశారు.జిల్లా కేంద్ర ప్రకటించే వరకు తమ పోరాటం ఆగదని, భవిష్యత్తులో మరింత ఉధృతంగా జిల్లా కేంద్ర సాధన కోసం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

